నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | అక్టోబర్ 21. 2024 | www.navatelangana.com

పాలమూరు వాసీకి డాక్టరేట్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ కు చెందిన ఉపాధ్యాయులు ఏ.ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆదివారం ఉస్మానియా యూని వర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో హిందీ విభాగంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆయన మిథిలేశ్వర్ సమగ్ర సాహిత్యం ఏక్ అనశీలన్ అనే అంశంపై జరిపిన పరిశోధన గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసినట్లు ఉస్మానియా ఆర్ట్స్ కళా శాల అధికారులు పేర్కొన్నారు. డాక్టర్ పట్టా పొందిన ఏ.ప్రవీణ్ కుమార్ గౌడ్ ప్రస్తుతం నవాబ్ పేట మండలం లింగంపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు అభినందించారు.

కృష్ణారెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా సేవలందించిన ఎల్ఎం కృష్ణారెడ్డి బదలీపై బాలానగర్ మండల్ హేమాజీపూర్‌కు వెళ్లారు.ముందుగా కొల్లూరు గ్రామస్తులు రైతులు ఘనంగా సన్మానించారు.నూతనంగా వచ్చిన రఘుపతి రెడ్డికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు గుప్తా,లక్ష్మీనరసింహరాజు,వాసు యాదవ్,చందర్ నాయక్,ఎండి ఖాజా మైనుద్దీన్,లంబ వెంకటయ్య, నరసింహ చారి,కంకంటి కృష్ణయ్య, సేవ్య నాయక్,లింబియానాయక్,రామ్మోహన్‌రెడ్డి,కోట్ల గోపాల్,సున్నాల కృష్ణ,నాగ అంజయ్య,ఏ జగన్,బంక శ్రీశైలం ,శ్రీరామ్ వెంకటేష్, బ్యాంకురాజు,పేట గోపాల్,బ్యాగరి చిన్నయ్య,నరేష్,అజయ్, శరత్,నాని, తదితరులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

సామాజిక వేత్త మొహియొద్దీన్‌కు డాక్టరేట్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక వేత్త సయ్యద్ మాసుమ్ మొహియొద్దీన్ డాక్టరేట్ అందుకున్నారు. శనివారం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు మాసుమ్ కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మాసుమ్ మొహియొద్దీన్ మాట్లాడుతూ 1988లో స్కాట్ గైడ్స్ విద్యార్థిగా సమాజ సేవను ప్రారంభించి గత కొన్నేళ్లుగా నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తూనే కొంతసమయం సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నేను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలకు డ్రాగన్ షోటోకాన్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ- మహబూబ్ నగర్

సంగారెడ్డిలో వచ్చేనెల 2 నుంచి ప్రారంభంకానున్న అండర్ -14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా కరాటే పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అర్బన్ అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్ కే మోసీన్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ కరాటే ఎంపికల్లో అండర్-14 విభాగంలో -42 కేజీ వెయిట్ కేటగిరిలో పఠాన్ ఫలక్, -46 కేజీ వెయిట్ కేటగిరిలో షాఫియ తస్లీం, అండర్-17 విభాగంలో -60కేజీ వెయిట్ కేటగిరిలో అయేషా తస్లీం ఎంపికైనట్లు తెలిపారు.ఆదివారం విద్యార్థులను స్థానిక ఎంవీఎస్ మైదానంలో కరాటే మాస్టర్ మోసీన్ శాలువాలతో సత్కరించారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, కరాటే మాస్టర్ మోసీన్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో యువనేత అభిమన్యు రెడ్డి హాజరు



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల్ చోక్కంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ నూతన గృహప్రవేశ వేడుకల్లో బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరైయ్యారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తా

- బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్



నవ తెలంగాణ- మిడ్జిల్

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి పనిచేస్తూ బీసీలందరినీ చైతన్యం చేస్తానని బీసీ సమాజ్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి మామిడిమాడ భాస్కర్ చెప్పారు. మండల కేంద్రం చెందిన భాస్కర్ కు బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా ఆదివారం బిసి సమాజ్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శిగా నియమక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర వచ్చి 75 సంవత్సరాలు దాటిన బీసీలు ఇప్పటికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారం ద్వారానే బీసీలలో మార్పు వస్తుందని రాజ్యాధికారం వైపు బీసీలను చైతన్యం కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, బీసీ సమాజ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా రాధక్రిష్ పుట్టినరోజు వేడుక



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల్ రాఘవపూర్ గ్రామ పంచాయతీలోని హన్మండ్ల తండాలో దేగావత్ సేవ్య నాయక్ కుమారుడు రాధక్రిష్ మొదటి పుట్టినరోజు వేడుకలకు బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరైయ్యారు. ఉమ్మడి మాజీసర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ వింగ్ నాయకులు, పాల్గొన్నారు.

గిరిజన సమ్మేళనానికి అందరూ భాగస్వాములు కావాలి

- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్



నవతెలంగాణ- రాజాపూర్

గిరిజన సమ్మేళనానికి అందరూ భాగస్వాములు కావాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ అన్నారు.తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 5,6 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే గిరిజన శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని బాలానగర్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి,అనంతరం నవంబర్ 5,6న జరిగే సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండా లను గ్రామ పంచాయతీలో గుర్తించి రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గిరిజన విద్యార్థు లకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ధర్మానాయక్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి చందర్‌నాయక్ ,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భీమ్లా నాయక్, మామిడి గుట్ట శంకర్ నాయక్, దీప్లానాయక్, సేవియా నాయక్, బద్రు నాయక్, తిరుపతి నాయక్,నరసింహ నాయక్, రాజునాయక్, ఈశ్వర్‌నాయక్, శ్రీనునాయక్ ,గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లకు

భద్రత కరువు

దిన దినగండంగా అతిథి ఆధ్యాపకులు

- హైకోర్టు ఉత్తర్వుల అమలు ఏది
- 10 ఏండ్లుగా పనిచేస్తున్న వైనం
- గత ప్రభుత్వం కనీస గుర్తింపు ఇవ్వలేదు
- రెగ్యులర్ ,కాంట్రాక్టు లెక్చరర్స్‌తో సమానంగా విధులు
- ఐదు నెలలగా పెండింగ్ వేతనాలు

అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కరువైంది.దినదిన గండంగా బతుకుతున్న అతిథి అధ్యాపకులకు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయడం లేదు.రాష్ట్రంలో1654 అతిథి ఆధ్యాపకులున్నారు. వీరి కుటుంబాలు జీవనం సాగక కుటుంబ భారంతో విలవిల లాడుతున్నారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహి స్తున్న వీరికి కనీస వేతన చట్టం అమలు చేయడం లేదు.రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా విధులు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలు పెంచుతున్న అతిథి అధ్యాపకుల పట్ల చిన్నచూపు తగ్గదని ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించి 72 పిరియడ్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "త్రిమెన్ కమిటీ" ద్వారా శాస్త్రీయబద్ధంగా ఎన్నికై గత 10 సంవత్సరాలుగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను హైకోర్టు జీవో నంబర్ 28131 /2023 ఉత్తర్వుల ప్రకారం మినిమమ్ టైం స్కేల్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాల్సి ఉంది .హైకోర్టు ఆర్డర్ కాపీలను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. ఆఫీసులో, తెలంగాణ ఉద్యమ నేత ఎమ్మెల్సీ కోదండరాం కు, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ మల్లు రవి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైకోర్టు ఆర్డర్ కాఫీని అందజేశారు.సమస్య న్యాయ బద్దమైంది మీకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని బయటకు చెబుతున్నప్పటికీ వీరికి న్యాయం జరగడం లేదు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని...నాగర్ కర్నూల్ జిల్లాలో 15 కాలేజీల్లో 73 మంది పాలమూరు జిల్లాలో13 కాలేజీల్లో 63 మంది వనపర్తి జిల్లాలో 12 కాలేజీలో 47మంది గద్వాల జిల్లాలో 8 కాలేజీలో 35 మంది నారాయణ పేట జిల్లాలో 8 కాలేజీలో 32 మందిఉమ్మడి పాలమూరు జిల్లాలోని మొత్తం 56 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 242 మంది గెస్ట్ లెక్చరర్స్ విధులు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో405ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1654 మంది కలరు. కార్పొరేట్ కాలేజీలు దాటికి కుదేలైపోతున్న ప్రభుత్వ ఇంటర్ విద్యాసంస్థల్ని బలోపేతం చేయడానికి ఇంటర్ విద్యాధికారుల సూచనలతో గత 10సంవత్సరాల నుంచి ఇంటర్ విద్య వ్యవస్థలో అంకితభావంతో సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారు.

అంకితభావంతో

పనిచేస్తు ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచుతూ ,రికార్డు స్థాయిలో ఇంటర్ రిజల్ట్స్ తెప్పించడంలో గెస్టు లెక్చరర్స్ కృషి బలమైన్నది.గత ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్స్ పై వివక్ష పూరితంగా వ్యవహారించింది.వనపర్తి, వెల్దండ, మెదక్, కొల్లాపూర్‌లో 5 మంది గెస్ట్ లెక్చరర్స్ మరణించడానికి కారణమైనది.ప్రస్తుత నేటి ప్రజాప్రభుత్వం అధ్యాపకులను ఆదుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి



సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కగా పాలిస్తు ప్రజలకిచ్చిన హామీలను నెరవేస్తున్నది. ఎలక్షన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అతిథి ఆధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి హైకోర్టు ఉత్తరం ప్రకారం ఎంటిఎస్ గా మార్చాలని మేధావులు, విద్యావేత్తలు విజ్ఞప్తి. ఐదు నెలల పెండింగ్ వేతన ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి.నేటి ప్రజాప్రభుత్వం అధ్యాప కులను ఆదుకోవాలి

ఐల సదానందం గౌడ్
అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు

కరివేన రిజర్వార్‌ను తక్షణమే పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు
- మండలం సీపీఐ(ఎం) ప్రథమ మహాసభలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కరివేన రిజర్వాయర్ ను తక్షణమే పూర్తి చేసి రైతులకు నీళ్ల ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు,సీపీఐ(ఎం) సినియర్ నాయకులు కిల్లె గోపాల్ పభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఐ(ఎం) భూత్పూర్ మండల ప్రథమ మహాసభ శ్రీశైలం అధ్యక్షతన అమిస్తాపూర్ గ్రామంలో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తిలు హాజరైనారు. మహాసభలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కార్మికులు, కష్టజీవులు, రైతులు వ్యవసాయ కూలీలు, వృత్తిదారుల సమస్యలు తీసుకొని పార్టీ పనిచేయాలన్నారు. మండలంలో గల పలు సమస్యలపై పరిష్కారం కోసం అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని ఆయన కోరారు. మండల పరిధిలోని కరివేన ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. రైతుల రుణమాఫీ 2 లక్షల తక్షణమే ప్రకటించాలన్నారు .రైతులకు రైతుబంధు విడుదల చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ ఈ చ్చిన వాగ్దానం కోసం ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. హైవే రోడ్ వెంట ఇండ్లు పంట పొలాలు పోతున్నవారికి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ,బోనస్ గ్రాట్యూటి తో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. అనం తరం నూతన కమిటీ కార్యదర్శిగా శ్రీశైలం, కమిటీ సభ్య లుగా బాలరాజు, వెంకట్ రాములు, ,8 మందితో నూతన కమిటీ ఏర్పడింది .14 మందిని జిల్లా మహాసభ కు ప్రతి నిధులుగా ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి శ్రీశైలం మండల కార్యదర్శి తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత



నవాబ్‌పేట: మండల పరిధిలోని కారూర్ గ్రామ శివారులో పోలీసులు రాత్రి సమ యంలో గస్తీ తిరుగుతున్న సందర్భంగా అందాజ తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో అనుమతి లేకుండా వస్తున్న ఇసుక టిప్పర్ ను నవాబ్ పేట పోలీసు కానిస్టేబుల్ భాస్కర్ పట్టుకుని పోలీసు స్టేషన్కు తరలించి టిప్పర్ డ్రైవర్ బాలకృష్ణ, యజమాని స్వామి రెడ్డి లపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ అనుమతి లేకుండా వస్తున్న ఇసుక టిప్పర్ డ్రైవర్ బాలకృష్ణ యజమాని స్వామి రెడ్డి లపై కేసు నమోదు చేశామన్నారు. తహశీల్దార్‌కు రిమాండ్ చేసి తగిన జరి మానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్థిక సాయం అందజేత



మిడ్జిల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మండలంలోని వాడ్యాల్ గ్రామానికి చెందిన బొర్రా కృష్ణయ్య మృతి చెందడంతో మిడ్జిల్ జిల్లా ఉన్నత పాఠశాలలో 1991-1992 బ్యాచ్ చెందిన తోటి స్నేహితులు ఆదివారం మృతుడు కృష్ణయ్య కుటుం బాన్ని పరామర్శించి వారికి రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్ర మంలో స్నేహితులు గంజి శేఖర్,ప్రతాప్ రెడ్డి నరేందర్ మూర్తి, సంపత్ కుమార్, ఉస్మాన్,వాడ్యాల విజయ్ కుమార్, ఎడ్ల శంకర్,ఖలీల్, మున్ననూర్ లక్ష్మయ్య, బుచ్చిరెడ్డి, సిరాజుద్దీన "జనార్ధన్‌చారి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు స్ఫూర్తి సీఎం కప్పు క్రీడాజ్యోతి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి క్రీడా కప్పు క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఆదివారం సీఎం కప్పు క్రీడాజ్యోతి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఘనంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ డీ .జానకితో కలిసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా మైదానం నుంచి మెట్టుగడ్డ వరకు క్రీడాకారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వివిధ క్రీడలల్లో ఎంతో ప్రాముఖ్యత ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ లక్ష్మణ్ ,జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాపాలనను జీర్ణించుకోలేకపోతున్న బీఆర్‌ఎస్ : ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలనను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీని 56 రోజుల్లో పూర్తిచేసి 11వేలమందికి టీచర్ పోస్టులను ఇచ్చి రికార్డు సృష్టించిందన్నారు. గ్రూప్-1 పరీక్షను ఎక్కడా విజయవంతంగా పూర్తిచేస్తామో అనే భయంతో ఈ పరీక్షను వాయిదా వేయించాలని కేటీఆర్, కొంతమంది బీజేపీ నాయకులు అభ్యర్థుల్ని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. వారి మాయమాటల్లో అభ్యర్థులు పడొద్దని సూచించారు. కేంద్రమంత్రి హోదాలో ఉండి బండి సంజయ్ జీవో నంబర్ 29ని చూపించి ప్రభుత్వంపై బట్టకాల్చి వేయాలని చూస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపట్ల యువత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మూసీ పునరుజ్జీవంపై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలో పసలేదన్నారు. మూసీపై చిల్లరరాజకీయాలు చేస్తే కేటీఆర్, హరీష్ రావులకు ప్రజలే బుద్ధిచెబుతారని హెచ్చరించారు. రైతు భరోసా ప్రతి రైతుకు ఇచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, కొన్న 48 గంటలలోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు ఎన్పీ.వెంకటేశ్, అజ్మత్అలీ, రాములుయాదవ్, ఫయాజ్, బండిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అతివలకు .....ఉపాధి బాట

- శిక్షణ, ఉద్యోగాలు ఇవ్వడమే స్కిల్ ఇండియా లక్ష్యం
- 6 కోర్సులు 172 సీట్లు అందుబాటులో
- కొత్త భవన శంకుస్థాపనకు ఐటీ మంత్రి రాక

శిక్షణ స్వల్ప కాలమే.... ఉద్యోగం ఉపాధి గ్యారంటీ... చేతిలో ఉన్నత చదువుల పట్టాలు ఉన్న కొత్తగా స్కిల్ కోర్సులు ముందుకు తెచ్చిన ప్రభుత్వం. డిగ్రీలు పీజీలు చేసిన సరైన స్కిల్ లేక ఉపాధి ఉద్యోగం దొరకగా దిక్కుతోచని స్థితిలో ఉన్న యువతకు సువర్ణ అవకాశం.

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధి శిక్షణ కేంద్రాలలో 6 కొత్త కోర్సులు తీసుకువచ్చింది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో 23న జిల్లా కేంద్రంలో కొత్త భవన శంకుస్థాపనకు ఐటీ మంత్రి రాక.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ లకు పూర్వ వైభవం తెచ్చేందుకు కొత్త కొత్త విధానాలను అవలంబిస్తుంది. అందులో భాగంగా టాటా టెక్నాలజీ కంపెనీ తో ఒప్పందం చేసుకొని రాష్ట్రముతంగా 65 ఐటిఐ లలో శిక్షణ గ్యారంటీ ఉపాధి పేరుతో కొత్త కోర్సులు ప్రవేశపెట్టింది. జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి దారిలో ఉన్న ప్రభుత్వ బాలికల పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో 35.71 కోట్ల వ్యయంతో కొత్త భవననికి శంకుస్థాపన చేయడానికి శ్రీకారం చుట్టింది. 23వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతులు మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు కోర్సులు ఏడాది పాటు మూడు కోర్సులు రెండు సంవత్సరాల పాటు శిక్షణ ఇచ్చి టాటా కంపెనీలోని ఉద్యోగాలు ఇస్తారని కళాశాల నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 65 ఐటిఐ లలో ఈ కొత్త కోర్సులు ప్రవేశ పెట్టమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా మొదటి దాపాలో 25 ఐటిఐ లకు అనుమతి ఇచ్చింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బాలికల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రం, వనపర్తి,మన్ననూర్ లో శిక్షణ కేంద్రాలు ఈ ఏడాది నుంచి ప్రారంభం అవుతున్నాయి. విద్యార్థులకు యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా స్కిల్ ఇండియా పెట్టు కున్నట్లు తెలుస్తుంది.

చదువు :ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ ,డిప్లమా, బీ.టెక్ చదివిన బాలికలు



మహిళల ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ప్రభుత్వం ఇచ్చింది.

దరఖాస్తు చేసుకునే విధానం : విద్యార్థినిలు తమ పదవ తరగతి మెమో, 4 నుండి 10 తరగతి బోనఫైడ్, కుల ధ్రువీకరణ పత్రం, బదిలి సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తో ఆన్‌లైన్‌లో దర ఖాస్తులు చేసు కోవాలని అధికారులు తెలిపారు. ఈ నెల 30 తేదీ వరకు సమయం ఉన్నది.

కొత్త కోర్సులు (ట్రేడ్) అందుబాటులో సీట్లు....

1.మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ ఏడాది కోర్సు 40 సీట్లు.
2.ఇండస్ట్రియల్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఏడాది కోర్సు 40 సీట్లు.
3.ఆర్టిసన్ యూజింగ్‌అడ్వాన్స్ టూల్స్ ఏడాది కోర్సు 20 సీట్లు.
4. బేసిక్ డిజైనర్ అండ్ విజువల్ వెరిఫైయర్(మెకానికల్) రెండు సంవత్సరాల కోర్సు 24 సీట్లు
5. అడ్వాన్స్ సిఎన్‌సి.మిస్సనింగ్ టెక్నీషియన్ రెండు సంవత్సరాల కోర్సు 24 సీట్లు.
6. మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ రెండు సంవత్సరాల కోర్సు 24 సీట్లు.

విద్యార్థినులకు వెంటనే ఉద్యోగాలు వచ్చే అవకాశం



రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుండి టాటా టెక్నాలజీ కంపెనీ భాగస్వామ్యంతో విద్యార్థి విద్యార్థులకు నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఆ కంపెనీ సంబంధిత బ్రాంచీలలో ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో స్కిల్ ఇండియా ఆధ్వర్యంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టిందని తెలిపారు. దీంతోపాటు మరికొన్ని నెలల్లోని 18 రకాల షట్టర్మ్ అడ్వాన్స్ కోర్సులు ప్రవేశపెట్టి తక్కువ సమయంలో శిక్షణ ఇచ్చేం దుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇక్కడ బాలికల కోసం హాస్టల్ కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నరని తెలిపారు.

శాంతయ్య,కళాశాల ప్రిన్సిపల్

రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్



నవతెలంగాణ -మిడ్జిల్

రైతులకు ప్రతి సంవత్సరం రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి పది నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టిందని రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ అని తేలిపోయిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి ,మండల అధ్యక్షులు పాండు యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాలు, జగన్ గౌడు, జంగారెడ్డి ,మాత్య నయక్, ప్రతాపరెడ్డి, శ్రీనివాసులు, సుకుమార్ ,వెంకటయ్య ,మంగలి నరసింహ, భాస్కర్, నవీనాచారి, బంగారు, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గండీడ్/మహమ్మదాబాద్ : రైతు భరోసా నిధులు విడుదలకు డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పిలుపుమేరకు ఉమ్మడి గండీడ్ మండల నాయకులు దేశాయిపల్లి ఎక్స్‌రోడ్‌లో ఆదివారం నిరసన చేశారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మండలాధ్యక్షుడు పెంట్యా నాయక్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు వెంకట్రాంరెడ్డి, రఘు యాదవ్,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్ పేట : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు,మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

మెడిసిన్ విద్యార్థినికి సీపీఎం ఆధ్వర్యంలో సన్మానం



నవతెలంగాణ- వీపనగండ్ల
మండల కేంద్రానికి చెందిన మునిగొండ గోపి మాధవి కూతురు అఖిల నీట్‌లో ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి మాట్లాడుతూ అఖిల పేద కుటుంబంలో పుట్టి ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం గ్రామానికే గర్వ కారణమన్నారు. వైద్య విద్య పూర్తి చేసి పేద ప్రజలకు వైద్యసేవలందించాలని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి ఆశన్న ,ఈశ్వర్ ,వెంకటేశ్వర గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ- పాన్‌గల్
వీపనగండ్ల మండలం కేంద్రంలో వచ్చేనెల 9,10వ తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఎం. బాల్యానాయక్ అన్నారు. ఆదివారం తెలరాళ్లపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాసభలో ప్రజలు, కూలీలు, రైతులు, నిరుద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా దశల వారి పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జములయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కృష్ణయ్య, భీమయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంపద దోచేందుకు కుట్ర

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ -వీపనగండ్ల
ప్రజా సంపదను దోచేందుకు పాలక పార్టీలు కుట్ర చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మండల పరిధిలో గోపాల్ దిన్నె గ్రామంలో ఆదివారం సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య అధ్యక్షతన మండల 7వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాన్‌వెస్లీతో పాటు జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా బస్టాండ్ చౌరస్తాలో సీపీఎం పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు రాములు ఎగరవేశారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కామ్రేడ్ లక్ష్మీ దేవమ్మ కామ్రేడ్ నరసింహ, కామ్రేడ్, చాకలి బాలస్వామి చిత్రపటాలకు జాన్‌వెస్లీ, జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక తీసుకురావడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను హరించి కేంద్ర పరిధిలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. భారత దేశం ప్రపంచంలో మూడవ ఆర్థిక దేశంగా ఉందని ప్రధాని మోడీ ప్రచారం చేస్తున్నారు కానీ ఇంకా దేశంలో 23 కోట్ల మంది రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. బీజేపీ మతత్వ ఏజెండాను పెంచిపోషిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను కాలరాస్తు, కార్మిక చట్టాల నిర్వీర్యం చేస్తుందన్నారు. కులగణన చేయడం బీజేపికి ఇష్టం లేదన్నారు. ప్రశ్నించే మేధావులను జైలకు పంపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతు రుణ మాఫీ రైతు భరోసా, మహిళలకు, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేయడం లేద న్నారు. మూసీ నది చుట్టూ రాజకీయాలు చేయడం జరుగుతుందని విమర్శించారు. రూ.1,50 కోట్లు చూపెట్టి మూసి నది సుందరీకరణ చేయడానికి సిద్ధమైందని, ప్రజల సంపదను దోపిడీ చేసేందుకు పాలక పార్టీలు కుట్ర చేస్తు న్నాయని వారు ఆరోపించారు. ఎన్నికల హామీల అమలు కోసం భవిష్యత్తులో చేపట్టే పోరాటాల్లో కార్యకర్తలు ప్రజలు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవ లంభిస్తూ, మతోన్మాదాన్ని పెంచిపోషిస్తుందన్నారు. నిత్యవసర ధరలను అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.



పార్టీ జెండా ఎగురవేస్తున్న సీపీఎం సీనియర్ నాయకుడు రాములు



మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు పోరాటాలు నిర్వహించాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల మహాసభలో కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి బాల్ రెడ్డి నివేదించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వం చారి, పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, సీపీఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్‌బాషా, ఎం.కృష్ణయ్య, మురళి, శాంతమ్మ మండల కమిటీ సభ్యులు ఆశన్న, ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, నిరంజన్, శేఖర్ రెడ్డి, రవిప్రసాద్, ఖాజా హుస్సేన్, బాలగౌడ్, వి.కృష్ణయ్య, రామ చంద్రయ్య గౌడ్, నాయకులు ఎం.వెంకటస్వామి, పడిగన్న, మౌలాలి, నాగరాజు, శివ, రంగస్వామి, తిరుపతయ్య, రాముడు, ముత్యాలు, బిచ్చన్న, వెంకటయ్య, కృష్ణయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా బాల్ రెడ్డి



బాల్‌రెడ్డి

వీపనగండ్ల: సీపీఎం మండల కార్యదర్శిగా బాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో నిర్వహించిన మండల మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ సమక్షంలో వీపనగండ్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బాల్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా గోవర్ధనగిరి నుంచి ఎండీ.మహబూబ్‌పాషా, రవిప్రసాద్, ఖాజా హుస్సేన్, గోపాలదిన్నె గ్రామం నుంచి నిరంజన్, బొల్లారం గ్రామం నుంచి ఎం.కృష్ణయ్య, బాలగౌడ్, వి.కృష్ణయ్య, కురుమయ్య, సంగినేనిపల్లి గ్రామం నుంచి ఆర్.మౌలాలి, పుల్గర్ చర్ల గ్రామం నుంచి శాంతమ్మ, వీపనగండ్ల నుంచి సిహెచ్ వెంకటయ్య, మురళి, ఈశ్వర్, ఆశన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్య లపై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఎస్‌బీఐ చైర్మన్‌కు ఘన సన్మానం



ఎస్‌బీఐ చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా నియమితులై మొదటిసారి వనపర్తికి వచ్చిన చల్లా శ్రీనివాసులును ఆదివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జాతీయ, అంతర్జాతీయ బ్యాంకింగ్ రంగాల్లోని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చైర్మన్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఒక 100 విద్యాసంస్థలు, నైపుణ్య సంస్థలను ఏర్పాటు చేసి వారికి రుణ సదుపాయం కలిపించి ప్రపంచములో అగ్రభాగంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, గౌడ్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో..



శ్రీనివాసులు శెట్టి దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఎస్‌బీఐ చైర్మన్ చల్ల శ్రీనివాసులు శెట్టి దంపతులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ గ్రహీత శంకర్‌కు సన్మానం



శంకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూర్
పీహెచ్‌డీ పట్టా అందుకున్న అమరచింత మండల కేంద్రానికి చెందిన శంకర్‌ను శనివారం రాత్రి సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ పశువుల కాపరిగా ఉన్న శంకర్ పట్టుదలతో వరకు పట్టుదలతో చదివి పీహెచ్‌డీ అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు విజయరాములు, అబ్రహం, కుతుబ్, సీఎస్.శెట్టి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థులకు..



విద్యార్థులను సన్మానిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి
మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులకు టీఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక టీఎన్జీవో భవనంలో శనివారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో మెడిసిన్ సీట్లు సాధించిన పలువురు ఉపాధ్యాయ పిల్లలు, ఆటో కార్మికుడి కూతురును టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శ ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంఈవోలు శ్రీనివాస్ గౌడ్, మద్దిలేటి, బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కష్టపడి తమ పిల్లలను చదివించి వైద్య రంగానికి అందించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు వైద్య విద్యలో ప్రతిభాను కనబరిచి ఆణిముత్యాలుగా ఎదగాలని ఆకాక్షించారు. మెడిసిన్ పూర్తి చేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, దేశానికి తమ సేవలు అందించాలని కోరారు. అనుకున్న లక్ష్యం వైపు పయనించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిహెచ్ఎంలు గణేష్, శంకర్ గౌడ్, సెక్టోరియల్ అధికారి కే. శేఖర్,ఉద్యోగ ఫెన్సెన్ దారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు హమీద్, బి.వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్ ,తిమ్మప్ప, డి.రాధకృష్ణ, గంగన్న, అయోధ్య రాములు, శ్రీరాం, సుజాత, విద్యార్థులు జే.అఖిల్, యం.కృతిక, డి.వికాస్, జి.శశికిరణ్, జె. వర్షిత, సోమకృషి, వర్షిని శ్రీ, అక్షయ, తరుణ్ కుమార్,శ్రీవాస్తవలనుతదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన బోరెల్లి నాగన్న రాములమ్మ కుమారుడు అనిల్‌కుమార్ వివాహ రిసెప్షన్ వేడుకలకు వివిధ పార్టీల నాయకులు పాల్గొని వదూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత సంఘం చైర్మన్ కేశవ్ నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాలకిష్టన్న, ఆత్మకూరు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు రఫిక్, మాజీ ఎంపీటీసీ అలివెల బీసన్న, గ్రామ మాజీ సర్పంచ్ సరోజ రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, సీఎం దిష్టి బొమ్మల దహనం



పాన్‌గల్‌లో రాస్తా రోకోలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-పాన్‌గల్
ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైదని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం పాన్‌గల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీరం హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి 11 నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప ఆచరణ అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేవలం 45 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని 55 శాతం మందికి రుణమాఫీ కాలేదన్నారు. రైతు భరోసా అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

పెబ్బేరు: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాలతో పెబ్బేర్ పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అధికారం కోసం రైతు భరోసా రూ. 15వేలు ఇస్తామని రైతులకు మాయ మాటలు చెప్పి, తీరా గద్దెనెక్కాక రైతు భరోసాను పక్కన పెట్టిందని విమర్శించారు. వానా కాలం సీజన్ అయిపోతున్నా రైతు భరోసా వేస్తారని ఎదురుచూసిన రైతుల ఆశలు అడియాశలయ్యాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు వనం రాములు, దిలీప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి, మాజీ జెడ్పీ టటీసీ పద్మవెంకటేష్, రాజశేఖర్ కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతి, గోపిబాబు, మేకల ఎల్లయ్య, హరిశంకర్ నాయుడు, విశ్వరూపం, వడ్డె ఈశ్వర్ ,



వీపనగండ్లలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకులు మధు, జూదం వెంకటేశ్, వెంకటన్న, గోవిందు, యాదగిరి, బాలస్వామి, రామచంద్రయ్య మేకల గోవింద్, బాలమ్మ, రామన్ గౌడ్, మొగులన్న, పరమేశ్, వెంకటేష్ గౌడ్ , సందీప్, వేణురెడ్డి, వెంకటన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు సత్య నారాయణగౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రామేశ్వరరావు, నా యకులు కురుమయ్య సాయిబాబా వేణుమాధవ్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మహేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూర్: ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, నాయకులు విరేష్ లింగం, లక్ష్మీకాంత్ రెడ్డి, జానకి రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు గౌడ్, ఎస్.ఎ.రాజు, బాలరాజు, రాజకుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-మదనపురం
మదనాపురం మండలం దంతనూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణి జమ్ములు తల్లి మిద్దె అక్కమ్మ అజ్జకోలు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మండ్ల శాంతమూర్తి తల్లి పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం ఆయా గ్రామాలకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆచప వెంట మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, నాయకులు విజయేందర్ రెడ్డి, కరగడ్ల మల్లేష్,ప్రవీణ్ రెడ్డి, చీర్లశ్రీను, బోయిని శ్రీను ఉన్నారు.

గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా మాచర్ల



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న రాష్ట్ర,జిల్లా నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు
పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా మాచర్ల శ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా మాచర్ల శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జి.నరసింహగౌడ్, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రమేష్ గౌడ్, ఉమేష్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ప్రభాకర్ గౌడ్, రాజు గౌడ్, కార్యదర్శిగా బలరాం గౌడ్, కోశాధికారిగా ఎస్.రంగస్వామి గౌడ్, మండల యు వజన సంఘం అధ్యక్షుడిగా అల్వాల సాయి గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, నెల్లికొండి మోహన్ గౌడ్, ఉపాధ్యక్షుడుగా రాకేష్ గౌడ్ భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నవీన్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా శివకుమార్ గౌడ్, కార్యదర్శిగా ప్రవీణ్ గౌడ్, కోశాధికారిగా కరుణాకర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌడజన గీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామన్‌గౌడ్, జిల్లా గౌరవాధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, వినోద్ గౌడ్, నరేందర్ గౌడ్ పులేందర్ గౌడ్ పెబ్బేరు శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలాల నాయకులు రాజశేఖర్ గౌడ్, మహేందర్ గౌడ్, ఎస్. సురేందర్ గౌడ్, ఎన్ .వెంకటేష్ గౌడ్, పబ్బ శేఖర్ గౌడ్, కె.బసవరాజ్ గౌడ్, శివశంకర్ గౌడ్, ఎన్. రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూర్ ,అమరచింత మండలాల్లోని రోడ్లుకు మహర్దశ రానున్నదని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకుడు కేశం నాగరాజు గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణ కోసం ధర్మాపురం గ్రామానికి రూ.2 కోట్లు నిధుల మంజూరు కాగా నందిమల్ల గ్రామానికి రూ.1,40 లక్షలు, ఆత్మకూరు మండలంలోని వీరరాఘవపురం గ్రామం నుంచి పామాపురం వరకు రోడ్డు రూ.60 లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

ఘనంగా చంద్రోదయం పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో ప్రముఖ పద్య కవి అల్వాల లక్ష్మణమూర్తి రచించబడిన చంద్రోదయం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, కవులు యన్నం రుగ్మందరెడ్డి, యాదగిరి ఆచారి, ఏపీ మల్లయ్య, సుధాకర్, అంజయ్య, రఘు రాములు గౌడ్, జైపాల్, లింగం గౌడు, శ్రీనయ్య గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. లక్ష్మణమూర్తి రచించిన చంద్రోదయం పుస్తకవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా..
పేదల బతుకులు మారడం లేదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-అచ్చంపేట

దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులూ మారుతున్నారు.. కానీ పేదల బతుకులు మారడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం కావస్తున్న రైతులకు వేయాల్సిన రైతు భరోసా డబ్బులు వేయకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీపీఐ(ఎం) అచ్చంపేట, అమ్రాబాద్, పదర ఏరియా మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అనేక బహిరంగ సభలలో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చారని, ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ సమీక్ష చేసుకొని రైతులకు ఇచ్చిన భరోసా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా 50శాతం మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా 50శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. దాని పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలని రైతులకు బ్యాంక్‌తో సంబంధం లేకుండా రెండు లక్షలు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) మహాసభలలో గత మూడు సంవత్సరాలు ప్రజల కోసం చేసిన పోరాటాలను ఆత్మ పరిశీలన చేసుకొని భవిష్యత్తులో తీసుకునే కర్తవ్యాలను తీసుకొని ముందుకెళ్లి సీపీఐ(ఎం) గ్రామ గ్రామాన విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన మండల కమిటీ 3 మండలాల్లో పార్టీ విస్తరణ కోసం రాబోయే కాలంలో స్థానిక సమస్యలను, గ్రామాలలో ప్రజా ఆందోళన పోరాటాలు బలంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్, జిల్లా నాయకులు శంకర్ నాయక్, మండల కార్యదర్శి మల్లేష్, మండల నాయకులు సైదులు, అడ్వకేట్ మల్లేష్, శివకుమార్ బి.రాములు, నిర్మలమ్మ, వెంకటయ్య, బక్కయ్య, వాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నిక



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన మహాసభల్లో భాగంగా సీపీఐ(ఎం) నాయకులు సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పి.నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటాలలో ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన సీపీఐ(ఎం) నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పురుగుల మందు పిచికారీ పంపులు పంపిణీ



నవతెలంగాణ-అచ్చంపేట

మండలంలోని సింగారం, ఐనోల్ గ్రామాల్లో ఆదివారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద రైతులకు వ్యవసాయ పరికరాలు ఛార్జింగ్ పురుగుల మందు పిచికారీ పంపులు, పంట పొలాలలో పురుగులు, దోమల నివారణకు సోలార్ ట్రిప్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డీఓ లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ అచ్చంపేట మండలాన్ని తమ సంస్థ దత్తత తీసుకోవడం జరిగిందని, రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని, రసాయన ఎరువుల, పురుగుల మందులను తగ్గించాలని కోరారు. రైతులకు సబ్సిడీపై మరిన్ని పరికరాలు అందించుటకు చర్యలు తీసుకుంటామని, రైతులందరికి తమ సంస్థ సహాయకరిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీఎఫ్ చరణ్, సింగారం ఉమ్మడి గ్రామ పంచాయతీ ట్రైనర్ రవీందర్ లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

జలకం లక్ష్మయ్య భౌతిక ఖాయానికి నివాళి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ విలేఖరి జలగం మదిలేటి గారి తండ్రి లక్ష్మయ్య అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ లక్ష్మయ్య ప్రార్థీవ దేహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల కృష్ణ, రామస్వామి, సుధాకర్, కురుమయ్య, కృష్ణ, శ్రీనివాస్, జగదీష్ గౌడ్, నాంచరి గౌడ్, స్వాములు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జీఓ 29 రద్దు చేయాలి : జిల్లా స్వేరోస్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జీఓ 29ని రద్దు చేయాలని స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపాకుల శివశంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో ఆదివారం స్వేరోస్ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గ్రూప్-1 అభ్యర్థులపై రాష్ట్ర ప్రభుత్వం రాక్షసంగా పోలీసు బలగాలతో దాడి చేయించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వైఖరిని జిల్లా స్వరోస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే రాజ్యాంగపరంగా జరగనివ్వకుండా సామాజికంగా న్యాయపరంగా పొందాల్సిన రిజర్వేషన్లు తుంగలో తొక్కి, వెనుకబడిన తరగతులకు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగేలా జీవో నెంబర్ 29 తీసుకువచ్చారని ధ్వజ మెత్తారు. ఈ జీవో 29ని ప్రభుత్వ వెంటనే రద్దుచేసి, అభ్యర్థులకు తగిన సమయం ఇచ్చి పరీక్ష నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా జాయింట్ సెక్రటరీ మబ్బు రాము, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుపేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తానని, పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నదే తన ఉద్దేశమని, ప్రతి వ్యక్తిని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలన్నదే తన లక్ష్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్ల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అధికారులు, బ్యాంక్ అధికారులతో ఈనెల 22న నాగర్‌కర్నూల్ పట్టణంలో చేపట్టనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అవగాహన సదస్సుపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక రకాల పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతీ, యువకులకు చేరువ చేసే దిశగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 22న పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు ప్రారంభవుతుందని,ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, ఎంఎస్ ఎంఈ, వివిధ బ్యాంక్‌లకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొంటారని, ప్రభుత్వాలు అందించే పలు పథకాలకు సంబంధించిన రుణాల మంజూరి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు లాంటి విషయాలను వివరిస్తారన్నారు. ప్రజలు తమకు అనుకూలమైన రుణాలను పొందడంతోపాటు అవసరమైన వారికి రుణాల మంజూరుతో పాటు బ్యాంక్‌ల గ్యారెంటీని అందించేలా ఉంటుందన్నారు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని యువతీ, యువకులు వ్యాపారవేత్తలుగా మారే అవకాశాలను తెలియజేస్తారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు ఈ అంశాలను తమ శాఖ పరిధిలోని అధికారులకు తెలియజేసి ఆయా శాఖల యందు తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరినీ అవగాహన సదస్సుకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా అధికారులు చూడాలన్నారు. అన్ని వర్గాల యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. డిగ్రీ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి ఒక మైలురాయిగా ఈ అవగాహన సదస్సు నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జోనల్ అధికారి శ్రీనివాస్, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ అవార్డు ఎన్జీవో అధ్యక్షుడు వెంకట్, నాగర్‌కర్నూల్ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, డీఈవో గోవిందరాజులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి నజీమ్ ఆలీ, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామ్‌లాల్, డీఆర్డీఓ ఉమాదేవి, ఎల్‌డీఎం శ్రీనివాసులు, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్, కాన్ఫిడరేషన్ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కో-ఆర్డినేటర్ పి.శ్రీనివాస్, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ ప్రెసిడెంట్ నల్లబాబు, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆర్‌సీఓలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు మెరుగైన ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ



పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన ఉచిత ఉన్నత విద్య అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 816లో 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 25 ఎకరాల స్థలంలో రూ.125 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం రాష్ట్రంలోనే ఆదర్శ భవనంగా నాగర్‌కర్నూల్ భవనాన్ని తీర్చిదిద్దాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను ఎమ్మెల్సీతో అడిగి తెలుసుకున్నారు. అన్ని కులాల విద్యార్థులు ఒకే దగ్గర చదువుకోవడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

మున్సిపల్ కార్మికులసమ్మె విరమణ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్, పెంచిన వేతనాలు వెంటనే చెల్లిస్తామని మున్సిపల్ కమిషనర్ రాతపూర్వక హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ 2021 నుంచి కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్ రూ.43,600 జనవరి నెల నుంచి రావాల్సిన పెంచిన వేతనాలు వెయ్యి రూపాయలు ఇవి ఏమి చెల్లించకుండా బడ్జెట్ లేదని కుంటి సాకులతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. కార్మికులకు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించకుండా అధికారులకు ఇష్టం వచ్చిన రీతిలో వేతనాలు చెల్లిస్తున్నారని, ఇదేమని అడిగితే పనిలో నుంచి తొలగిస్తున్నారన్నారు.ఒక్కరోజు పనికి రాకపోతే వారం రోజులు పనిష్మెంట్ ఇస్తూ వారిని సూపర్వైజర్లు తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఆఫీసులో తండ్రి కొడుకులిద్దరూ వేతనాల చెల్లింపులో దోపిడీకి పాల్పడుతుంటే మరొకరు కార్మికులను బెదిరించే పనిలోని నిమగ్నమయ్యారన్నారు. కనీసం సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని సంవత్సరానికి ఇవ్వాల్సిన దుస్తులు, గ్లౌజులు, సబ్బు, నూనెలు కూడా ఇవ్వకుండా వారితో పని చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కమిషనర్ ఇచ్చిన వ్రాతపూర్వక ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. లేదంటే మళ్లీ సమ్మె కొనసాగిస్తామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, కౌన్సిలర్లు కావలి శ్రీనివాసులు, నిజాముద్దీన్, కార్మికులు శేఖర్, భీముడు, రమేష్, బాలరాజు, వెంకటయ్య, సత్యం, నరసింహ, మహేష్, సుభాష్, హుస్సేన్, మురళి, రామస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య ఎల్లమ్మ, లక్ష్మీ, భూదేవి, కృష్ణమ్మ, వెంకటమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లలో కేంద్రం వాటా పెంచాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలీశ్వర్



నవతెలంగాణ-కందనూలు

వికలాంగుల పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.5వేలకు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ బాడీ సమావేశం కోట్ల గౌతమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై ఆయన హాజరై మాట్లాడుతూ దేశంలో తిండి లేక 10కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు 300 శాతం పెంచి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారలు వేసి సంపన్నులకు లక్షల కోట్ల రాయితీ ఇచ్చే హక్కు మోడీకి ఎక్కడిదాని ప్రశ్నించారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయాలని కుట్రలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 2011 నుండి వికలాంగులకు 300 రూపాయలే పింఛన్ ఇస్తుందని, ధరల పెరుగుదలకు అనుగుణంగా పింఛన్ రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్‌కు చైర్మన్ నియమించలేదు. 9 నేషనల్ ఇన్స్టిట్యూట్‌ను 4 సంస్థలుగా విలీనం చేయాలనీ నిర్ణయం చేసింది. నేషనల్ ఇన్స్టిట్యూట్స్‌లలో కొత్త నియమాలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు చేయాలనీ నిర్ణయం చేస్తే కోర్ట్ తీర్పు తో వెనక్కి తగ్గింది. ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదు. కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. అక్టోబర్ 25, 27తేదీల్లో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌతమ్, కుర్మయ్య, ఆనంద్, ఆంజనేయులు, స్వామి, లక్ష్మణ్, సువర్ణ, బంగారు, నాగరాజు, రాంబాబు తదితరులున్నారు.

రైతు భరోసా నిధుల కోసం బీఆర్ఎస్ రాస్తారోకో







నవతెలంగాణ-తెలకపల్లి

వానాకాలం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశంపై ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను మభ్యపెట్టి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరమని, ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. మండల పుర వీధులగుండా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను ఊరేగించారు. అనంతరం నెహ్రూ చౌరస్తాలో దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆర్.రమేష్, లక్ష్మమ్మ మాజీ సర్పంచులు వెంకటరెడ్డి, శైలజ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, శృతి విష్ణు, సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలం మర్రిపల్లి గ్రామంలో రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రైతు వేదిక వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షా చేపట్టారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు మర్రిపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, ఉప్పరపల్లి అధ్యక్షుడు శ్రీనివాసులు, పెద్దాపూర్ అధ్యక్షుడు గెలువయ్య, యూత్ నాయకులున్నారు.

తిమ్మాజిపేట : రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, నాయకులు స్వామి, హుస్సేని, రవీందర్ రెడ్డి, కొత్త వెంకటేష్, నాగరాజ్ గౌడ్, అయబ్ ఖాన్, ప్రశాంత్, మోహన చారి, సైఫ్, రాజేందర్ రెడ్డి, వెంకటస్వామి, శివ, రాఘవాచారి, అబ్బాసల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తి : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలో స్థానిక నాయకులు ఆదివారం మున్సిపల్ చైర్మన్ సత్యం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో రాస్తారోకోకు దిగారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : అధికారం కోసం అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపరిచారని ఇచ్చిన ఏ యొక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేక రోజుకో మాట చెబుతూ కాలం చెల్లిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని పై బస్టాండ్‌లో ఆదివారం రోడ్డుపైన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, బ్రహ్మయ్య, విజయ రామారావు, నాయకులు, కార్యకర్తలు, రైతులున్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.









మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని

- తెలంగాణ జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మొట్ట మల్లేష్



నవతెలంగాణ-కందనూలు

జీవో నెంబర్ 60 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మొట్ట మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం తుమ్మ మహేష్ అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12,750 గ్రామపంచాయతీలో సుమారుగా 55వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పనిచేస్తున్నారు. గ్రామంలో మంచినీటి సరఫరా, వీధిలైట్లు, హరితహారం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డ్రైవర్, ఆఫీస్ వర్క్ నిర్వహణ తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నామన్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ ఉద్యోగ భద్రత, పనికి తగిన వేతనం ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో పూట గడవడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో 4, 5 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు అప్పులపాలై ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నేటి ఈ ప్రభుత్వం 10నెలలు గడుస్తున్నప్పటికీ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చకపోవడంతో నవంబర్ నెల 5, 6 తేదీలలో హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర 48గంటల నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమ్మెకు జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో పనులు బంద్ చేసి సమ్మెకు సిద్ధమవుదామని కార్మికులకు పిలుపునిచ్చారు. కావున వెంటనే పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 60 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రూ.10లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెమ్మ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, రామకృష్ణ, మహమూద్, బాలస్వామి, రాములు, మల్లేష్, పరశురాములు, వెంకటరెడ్డి, బాలస్వామి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దిగజారి మాట్లాడుతున్నారు

- మాజీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వయసు మీద పడడంతో ఆయన ఏం మాట్లాడుతున్నాడో తెలియని పరిస్థితి ఏర్పడిందని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన రాజకీయ భిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీ ద్వారా ఎమ్మెల్యేగా గెలుపొంది పదవికి రాజీనామా చేయకుండానే బీఆర్ఎస్‌లో చేరిన విషయం మర్చిపోయావా అంటూ ప్రశ్నించారు. తిన్నింటి వాసాలు లెక్కించే నీవు నిజాయితీగా రాజకీయాలు చేస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. 2018 నుంచి 2023 వరకు నియోజవర్గంలో చేసిన అభివృద్ధిపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఉమ్మడి జిల్లాలో పలు నియోజకవర్గాలలో 100 పడకల ఆస్పత్రిలో నిర్మిస్తే, కల్వకుర్తిలో నీ చేతకానితనం వల్ల వంద పడకల ఆస్పత్రి నిర్మించలేదన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈరోజు ఈ ప్రాంతానికి సాగునీరు అందుతుందంటే అది ఎమ్మెల్యే నారాయణరెడ్డి పుణ్యమే అని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత విమర్శలు చేయడం నీతి మాలిన చర్యగా వారు అభివర్ణించారు. పార్టీలో ప్రాధాన్యత తగ్గుతుందనే విషయాన్ని గమనించిన జైపాల్ యాదవ్, కేసీఆర్, కేటీఆర్ మెప్పు పొందడానికి ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నువ్వు కల్వకుర్తి నుంచి కేసీఆర్ ఫామ్ హౌస్ వరకు పొర్లు దండాలు పెట్టిన రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో నీకు బీఆర్ఎస్ టిక్కెట్ వచ్చే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చౌకబారు విమర్శలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

కరపత్రాల విడుదల



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా ఎస్సీ 57 కులాల అధ్యక్షుడు పోర్ల లింగప్ప ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఆదివారం చలో హైదరాబాద్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే నిరసన దీక్ష కార్యక్రమానికి మాదాసి / మాదారి కురువ కుల పెద్దలు, యువకులు, నాయకులు, విద్యార్థులు, చిన్న, పెద్ద, ఐక్యతతో మక్తల్, నారాయణపేట నియోజకవర్గ నుంచి ఈ యొక్క నిరసన దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ బండారి మల్లేష్, రాచాల భీమరాజు, చిత్తనూరు ఆశప్ప, బసాయపల్లి మల్లేష్, జీ. వెంకటేష్, కప్పే మహేష్, కప్పే ఎర్రప్ప, బోండా మల్లేష్, బుడగ జంగం రేవల్లి శ్రీనివాస్ రాజు, బుడుగ జంగం రాజు, దొమ్మరి రాములు, మధు, వెంకటప్ప, 57 ఉపకలాల నాయకులు తదితరుల పాల్గొన్నారు.

తక్షణమే పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని బిజ్వార్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో నిధులు పూర్తిగా విడుదల కాక మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిందని, తక్షణమే నిధులు విడుదల చేసి టాయిలెట్స్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని సామాజిక కార్యకర్త,హై స్కూల్ విద్యా కమిటీ మాజీ విద్యావేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మన ఊరు మనబడి పథకంలో భాగంగా.. మండలంలోని బిజ్వార్ గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు సంబంధించి మరుగుదొడ్ల నిర్మాణానికి రూ ముప్పై ఐదు లక్షల నిధుల అంచనాతో 2022 ఏప్రిల్ నెలలో ప్రారంభమైన కానీ టాయిలెట్స్ నేటికీ పూర్తి కాక పోవడంతో విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టాయిలెట్స్ నిర్మాణాలను కలెక్టర్ శ్రీహర్ష కోయ స్వయంగా పర్యవేక్షించి పనులు వేగవంతం చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారని, దీనికిగాను గుత్తే దారులు కూడా దాదాపు 80 శాతం మేర పనులు పూర్తి చేశారని పేర్కొన్నారు . పూర్తిస్థాయిలో నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదని మహేష్ గౌడ్ గుత్తిదారులను ప్రశ్నించగా నిధుల లేమితో ఇంకా టాయిలెట్స్ కుండీలు అమర్చలేదని, విద్యుత్తు దీపాలకు సంబంధించిన పరికరాలు కూడా అమర్చలేదని తెలిపారని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు అసంపూర్తిగా మిగిలిపోయిన టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించి గుత్తేదారులకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసి టాయిలెట్స్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థినీ, విద్యార్థుల ఇక్కట్లు తీర్చాలని కోరారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఏఐపీకే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి



నవతెలంగాణ - నారాయణపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా రైతుల రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలలో జమ చేయాలని ఏఐపీకే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాయిదా వేయడం రైతులను మోసగించినట్లేనని పేర్కొన్నారు. రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చి ఎకరాకు సంవత్సరానికి రు.10, వేల నుంచి మేము అధికారంలోకి వస్తే రు.15 వేలకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చారని, దీంతో పాటు రైతు రుణమాఫీ, రైతు బీమా, వ్యవసాయ పంటలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎం ఎస్ పీ తో పాటు రూ.500లు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వీటన్నింటిని అమలు చేయకుండా నీరు కారుస్తూ దాటా వేసే రకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం తగదని అన్నారు. శని వారం రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో సాక్షాత్తు కమిషన్ చైర్మన్ ఎన్.కోదండ రెడ్డి తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసా అమలు కోసం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాం. నివేదిక ఆధారంగా క్యాబినెట్లో చర్చించి రైతు భరోసాను అమలు చేస్తామన్నా.. కానీ ఇప్పటికీ నివేదిక రాలేదని దాని మూలంగా ఖరీఫ్ సీజన్ కు ఇవ్వవలసిన రైతు భరోసా ఇవ్వడం సాధ్యం కాదనడం, బాధ్యత గల ఉపముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నియమించిన మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థమ వుతుందన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయల దాకా మూడు విడతలగా పూర్తిస్థాయిలో అమలు చేసి తీరుతామన్న ప్రభుత్వం సాంకేతిక కారణాల సాకుతో దాదాపు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ అవ్వాల్సి ఉండగా 22.37 లక్షల మంది రైతులకి మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకోవడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు.. వెంటనే రుణమాఫీ చేసి ఖరీఫ్ సీజన్ రైతు భరోసా రూ.లు రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో చేస్తామని హెచ్చరించారు.

మాలల ఆత్మగౌరవ సభను.. విజయవంతం చేయాలి



- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెవ్వమాధవులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఈ నెల 27న నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెవ్వ మాధవులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాలల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలన్నారు. మాలల ఐక్యతను చాటుతూ సమస్యల సాధనకు అలుపెరుగని పోరాటం చేద్దామన్నారు. గ్రామాల వారీగా మాలలు ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి చింత సత్తి , మాజీ ఎంపీపీ

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ - నారాయణపేట

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు నారాయణపేట సన్ షైన్ స్కూల్ విద్యార్థులు ఆదివారం మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కరాటే పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందుతున్న సన్ షైన్ స్కూల్ విద్యార్థులు ఎం.స్రవంతి, బి.కార్తీక్ లు అండర్ 14 విభాగంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన, ఉపాధ్యాయ బృందం, కరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ కేశవ గౌడ్, కరాటే కోచ్ అశోక్ తదితరులు విద్యార్థులకు శాలువాతో సత్కరించి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి నారాయణపేట జిల్లాకు గుర్తింపు తేవాలని అన్నారు.

రైతు భరోసాపై .. బీఆర్ఎస్ నిరసన

నవ తెలంగాణ - నర్వ

రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనతో బీఆర్ఎస్ నేతలు, రైతులు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇచ్చిన హామీ మేరకు.. తక్షణమే రైతు భరోసా అమలు చేయాలని గులాబీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ రైతు భరోసా పథకం కోసం రైతన్నలు ఎదురు చూస్తున్నా సర్కారు మొండి చేయి చూయించడం సరికాదన్నారు. పంట సాగు కోసం గత ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ.10 వేలు రెండు విడతల్లో ఇచ్చేది. అయితే అదే పథకాన్ని రైతు భరోసాగా మార్చి పంట పెట్టుబడి సాయంగా (ఖరీఫ్, రబీ సీజన్‌లో) ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు కావస్తున్నా కూడా ఇంకా ఈ పథకం అమల్లోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల తమ ప్రభుత్వంలో కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా నిధులు జమ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. రైతు భరోసా విధివిధానాలతో రైతు బంధు పతకాన్ని శాశ్వతంగా ఎగరగొట్టే ప్రయత్నంను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులను జమ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలున్న రైతులకు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు, మండల రైతులు పాల్గొన్నారు.





నవ తెలంగాణ - మరికల్

తెలంగాణలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేతల పార్టీ కానీ, ఇచ్చిన హామీలను ఎగరగొట్టి రైతులను ముంచే పార్టీ కాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య, కృష్ణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఆదేశాలతో ఆదివారం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు,కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా మరికల్ మండల కేంద్రం ఇందిరా గాంధీ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఎన్నో హామీలు చెప్పి గెలిచిందని,ప్రజలను,రైతులను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు రైతులు మీ ప్రభుత్వ తీరును చూస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రైతులకు రూ.500ల బోనస్ ఇస్తామని బోకస్ మాటలు చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ మూరు కొండారెడ్డి, అశోక్ కుమార్, కే కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, పీ.నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండలంలోని ఎల్లిగండ్ల, పసుపుల, కన్మనూర్,వివిధ గ్రామాల,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,యువ నాయకులు, పార్టీ శ్రేణులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలపై డీఈఓ దృష్టి సారించాలని వినతి

నవతెలంగాణ - కందనూలు



జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులుకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య, ధర్మ టీచర్స్ యూనియన్ , స్టేట్ టీచర్స్ యూనియన్ తరఫున మెమోరాండం అందించారు. విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ 2024 డీఎస్సీ నియామకాలపై అవినీతి అవకతవకలపై అసత్య ఆరోపణలు ప్రింట్ మీడియా సోషల్ మీడియా తరుచుగా వస్తున్నాయని, దీంతో జిల్లా విద్యాశాఖకు పాఠశాలకు మచ్చ పడుతున్నదని, ఉపాధ్యాయులు సహృద్భావ వాతావరణంలో పనిచేయడానికి మానసికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంతమంది విద్యాశాఖ కార్యాలయ సిబ్బందిపై ఉపాధ్యాయులపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని నివారిం చడానికి తగు చర్యలు తీసుకోవాలని ఈ ఆరోపణలను డీఈఓ కూడా ఖండించి విద్యాశాఖ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కోఆర్డినేటర్ వంకేశ్వరం నిరంజన్, దళిత నాయకులు వడ్డెమాన్ విష్ణుమూర్తి,ఉపాధ్యాయ సంఘాలు, ధర్మ టీచర్స్ యూనియన్ డీటీయూ జిల్లా అధ్యక్షులు గుడిపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శులు కూరాకుల ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి కొంగరి జానయ్య ట్రెజరర్ నల్లవాల అర్జున్ కార్యదర్శులు స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ)కార్యదర్శి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మార్చాల గ్రామంలో.. సమతా నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

మండలంలోని మార్చాల గ్రామంలో నిరుపేద విద్యార్థులకు చదువులో నైపుణ్యంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు స్థానిక సీపీఐ(ఎం) నాయకుడు కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమతా నాలెడ్జ్ సెంటర్ ను ఆదివారం సాయంత్రం రిటైర్డ్ డీఆర్డీఓ రాజేశ్వరరావు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ప్రజాశక్తి మాజీ ఎడిటర్ వినయ్ కుమార్, మాజీ సైంటిస్ట్ సాయిబాబు, మాజీ సర్పంచి వట్టెపు కృష్ణయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని సమతా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కేంద్రం వల్ల నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రారంభకులు అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సెంటర్యంలో ప్యూటర్ తో పాటు ఇంటర్నెట్ సౌకర్యం, కోటి పరీక్షలకు అవసరమైన పుస్తకాలు సమకూర్చినట్లు నిర్వాహకులు కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందీప్ కుమార్, లక్ష్మారెడ్డి, శ్రీశైలం యాదవ్, రామకృష్ణ, కాజా పాషా, ఆంజనేయులు, అంజిరెడ్డి, జమాలుద్దీన్, శ్రీశైలం, రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

- పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ - నవాబ్ పేట



ఈ కుబేర్ వ్యవస్థ రద్దు చేయాలని పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన సాధారణ భవిష్య నిధి పాక్షిక ఉపసంహరణ బిల్లులను, కాలపరిమితి పూర్తయి మెచ్యూరిటీ అయిన సాధారణ బీమా పథకం బిల్లులను, సరెండర్ బిల్లులు, ఉపాధ్యాయులు తమ తమ సంబంధీకుల వైద్య చికిత్సల నిమిత్తం చేసిన ఖర్చుల బిల్లులు ఏడాది ఫైగా ఈ కుబేర్ లో ప్రభుత్వ అనుమతికై వేచి ఉన్నా యని అధికారులు చెప్తున్నారని ఈ ఈ-కుబేర్ వ్యవస్థ వల్ల ఉపాధ్యాయులు తాము దాచుకుని, ఇం టి నిర్మాణం లేదా రిపేరు, పిల్లల వివాహ ఖర్చుల కోసం దాచుకున్న సొమ్ము అవసరాల కోసం వాడుకొనేలా ఇవ్వకపోవడం వల్ల అధిక మిత్తీలకు అప్పులు తెచ్చి మిత్తీలు కట్టలేక, తమ బిల్లులు మం జూరు కాక ఇబ్బందులు పడుతున్నారని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ బాబు, రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నవాబు పేట మండల ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈరోజు జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో పీఆర్టీయూ తెలంగాణ నవాబుపేట మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ-కుబేర్ వ్యవస్థ ను రద్దు చేసి వెంటనే పెండింగులో ఉన్న అన్ని బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల బిల్లులకు గ్రీన్ ఛానెల్ ద్వారా ఎలాంటి ఆటంకాలు లేకుండా చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

23న రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ- నవాబ్ పేట



లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాద్లో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించడం జరుగుతుందని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి చందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్యక్రమంలో భాగంగా ఎజెండా అంశాలైన బంజారా భాషను గోర్ బో లిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని, గిరిజనులకు జిల్లాను యూ నిట్‌గా తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పది యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ పోస్టులలో గిరిజనులకు జరిగే అన్యాయంపై ,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన ఎస్టీ హామీలపై చర్చ ఉంటుందని లంబాడి హక్కుల పోరాట సమితి భవిష్యత్తు కార్యాచరణపై చర్చ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాతీయ కార్యవర్గ సభ్యులు అన్ని జిల్లా అధ్యక్షులు అన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

బడుగు,బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్

- కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఊర్కొండ మండలం రాచాలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బొల్లెపోగు పరుశ రాములు తండ్రి బొల్లెపోగు మైసయ్య(60) గుండె పోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వార విషయం తెలుసు కున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి 5వేల ఆర్థిక సాయం, హైద్రాబాద్ వాస్తవ్యులు హైమవతి యాదగిరి రెడ్డి రూ. 10వేలు, రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి రూ.10 వేలు మొత్తం రూ.25 వేలను మృతుని పెద్ద కుమారుడైన పరుశ రాములుకు అందించి మృతుని కుటుంబానికి మానసిక ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య,, హైమవతి యాదగిరి రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు నర్సింహ, రాములు (బంటు), చిన్న హుస్సేన్, కిట్టు, వెంకటాపురం కృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలంలోని ఉమాపూరు గ్రామానికి చెందిన తంగెళ్ళ బాల మల్లయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంకురి బాలస్వామి వెంకటయ్య మల్లయ్య శ్రీశైలం భగవంతు సుల్తాన్ బాలయ్య తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ - గద్వాల
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నర్మద



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై చిన్న చూపు చుస్తున్నారన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడం లో ప్రభుత్వ లు విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే మహిళా హక్కుల సాధన, రక్షణ కోసం ఐద్వా ముందుకు సాగుతుందన్నారు. అక్టోబర్ 21,22,23 భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, కొత్తగూడెం లో జరుగ బోయే రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర మహా సభల సందర్భంగా 21 వ తేది కొత్త గూడెంలో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు ముఖ్య అతిథిగా బృంద కరత్ మాజీ రాజ్య సభ సభ్యురాలు,కేంద్ర కమిటీ నాయకులు, రాష్ట్ర నాయకులు వస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో మహిళలు పెద్దసంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెలమ్మ జిల్లా కమిటీ సభ్యులు జయమ్మ, సుజాత, రత్నమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు, జీకే ఈదన్న



నవ తెలంగాణ - అలంపూర్

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు, జీకే ఈదన్న కోరారు. ఆదివారం మండలంలోని క్యాతూరు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మూడవ మహాసభ రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ నూతన కార్యదర్శిగా బంగారు రఫీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా మహాసభల కర్ర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25, 26 తేదీలలో సీపీఐ(ఎం) జోగులాంబ గద్వాల జిల్లా మూడవ మహాసభలు జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్లో జరుగుతున్నాయని తెలిపారు. సభ్యులు, సానుభూతిపరులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో గడచిన మూడేళ్ల కాలంలో జరిగిన ప్రజా పోరా టాలను సమీక్షించి, వచ్చే మూడేళ్ల కాలంలో ప్రజలు, రైతులు కార్మికులు, మహి ళలు, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో చేయాల్సిన పోరా టాలను కర్తవ్యాలుగా, తీర్మానాలుగా ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా నూతన కమిటీని ఎన్నుకొన్నున్నట్లు తెలిపారు. మహాసభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ ముఖ్య అతిథులుగా వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యులు రామాంజనేయులు, ఎండీ రజాక్, భాను, రాము, నవీన్ పాల్గొన్నారు.

డాక్టర్. రఘునాథ్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ - గట్టు

గద్వాల పట్టణంలోని సీనియర్ వైద్యులు బిజ్వారం డాక్టర్.రఘునాథ్ రెడ్డిని గట్టు మండలం మాజీ ఎంపీపీ జే.విజయ్ కుమార్ తనయురాలు వైద్య విద్యార్థినీ జె.ఝాన్సీ రాణి నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన శుభ సందర్భంగా సీనియర్ వైద్యులు బిజ్వారం డాక్టర్.రఘునాథ రెడ్డిని ఆయన నివాసంలో వైద్య విద్యార్థిని జె.ఝాన్సీ రాణి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పెద్దాయన నుంచి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ బిజ్వారం డాక్టర్.రఘునాథరెడ్డి వైద్య విద్యార్థినీ జె.ఝాన్సీరాణి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మల్దకల్ మండల మాజీ జెడ్పీటీసీ వై ప్రభాకర్ రెడ్డి వైద్య విద్యార్థినీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ రఘునాథ రెడ్డి వైద్య రంగానికి సంబంధించి వైద్య విద్యార్థినికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని కుర్తి రావులచెరువు గ్రామంలో పటేల్ ప్రభాకర్ రెడ్డి కుమారుడు పటేల్ రామచంద్రారెడ్డి ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. దీంతో తీవ్ర విషాదంలో ఉన్న పటేల్ ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి , టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం పటేల్ రామచంద్రారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి , బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. అలాగే నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లవన్న, విష్ణు,ప్రేమ్ రాజ్,రంగస్వామి,కృష్ణ, బంగి పరుష, హన్మేష్, బోయ ఆంజనేయులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ సన్నాహక సమావేశం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024-25 విద్యా సంవత్సరానికి నవంబర్ నెలలో జరగబోయే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు సంసిద్ధం కావాలని రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి జితేందర్ తెలిపారు. ఆదివారం ఓ ప్రైవేట్ సంస్థలో జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జోగులాంబ గద్వాల జిల్లా జనవిజ్ఞాన వేదిక సభ్యులకు సలహాలు సూ చనలు ఇచ్చారు. జిల్లా స్థాయిలో జేవీవీ ఆధ్వ ర్యంలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమా వేశం లో రుషిరాజ్, వేమారెడ్డి, ఎల్లస్వామి, పరంజ్యోతి, రామన్న, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్
- బీఆర్ఎస్ నాయకుల ధర్నా , నిరసనలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టారు. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసాను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు.. ఆదివారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు రూ.10 లు మాత్రమే ఇస్తున్నాడని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.15 వేలు రైతు భరోసా పేరుతో ఇస్తామని , అదేవిధంగా ఒకే సారి రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఈ రోజు రాష్ట్ర రైతాంగాన్ని నట్టేట ముంచే కుట్ర చేస్తుందని , అందులో భాగంగానే నిన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతు బంధు ఉండదని చెప్పడం అంటే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఏవిధంగా మోసం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు ప్రతి సంవత్సరం ప్రతి ఎకరాకు రూ.15 వేలను ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అతి, గతిలేదన్నారు. భూమి లేని ఉపాధి హమీ రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పి పేదలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వరికి క్వింటాల్‌కు రూ.500 లు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ గుర్తుమీద కేసీఆర్ దయతో గెలిచి పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరాడని అన్నారు. పైకి మాత్రం గద్వాల అభివృద్ధికి పార్టీ మారాను అని అంటున్నారన్నారు. పార్టీ మారి 3 నెలలైంది ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క అభివృద్ధి జీఓ తేలేని అసమర్థుడు అని అన్నారు. ఈ సీజన్ రైతు బరోసాను (పెట్టుబడి సాయాన్ని) వెంటనే విడుదల చేయాలని,ప్రతి రైతుకు సంపూర్ణ రైతు రుణమాఫీ చేయాలని, వరికి రూ.500 లు బోనస్ ను వెంటనే ఇవ్వాలని, పత్తి రైతులకు ఎంఎస్పీని చెల్లించి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంతపురం బీచుపల్లి, బింగిదొడ్డి మత్తాలి, ప్రతాప్ రెడ్డి,రవి, నీలిపల్లి నరసింహ, తిరుమలేష్, కుర్వపల్లి వెంకటన్న, మల్దకల్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం..

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. అయిజ మున్సిపాలిటీ పెట్రోల్ బంక్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సందర్భంగా పోలీసులు అడ్డుకున్నారు. అక్కడే బేటాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ రైతులను నట్టేట ముంచిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలనీ, ఎన్నికల సందర్భంగా మ్యానిఫెటో లో రైతులను మభ్యపెట్టే మాటలు చెప్పి, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రైతులను కన్నీళ్లు పెట్టించడం దుర్మార్గం అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు డబ్బులు లేవు మేము ఇప్పుడు రైతు భరోసా ఇవ్వలేం.. వచ్చే వానకాలం ఇస్తామని అనడం ఇది ఎంత వరకు సమంజసం అని, రైతులకు రుణమాఫీ , రైతు భరోసా ఇచ్చే వరకు బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, కౌన్సిలర్లు హుస్సేన్, వెంకటేష్, ఆంజనేయులు, నాయకులు కొత్తపల్లి మాజీ సర్పంచ్ మహేష్, మాజీ ధర్మకర్త భూమిపురం రమేష్, ఏక్లాస్పురం పెద్దన్న ఆంజనేయులు, చాంద్ పాషా, టౌన్ మాజీ వీరేష్, ఉప్పరి నాగేష్,సంకపురం కృష్ణయ్య గౌడ్, రామచంద్ర రెడ్డి, గొల్ల రాముడు యాదవ్, ఖాజా, చిన్న తిమ్ములు, రాజు, మాధవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ..బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం చెబుతుందని ఎన్నికలకు ముందే కేసీఆర్ చెప్పిన మాటలను రేవంత్‌రెడ్డి సరార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టి రైతుల నోట్లో రేవంత్ రెడ్డి మట్టి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలం రైతు భరోసా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వాల్సిందేనని.. లేదంటే కాంగ్రెస్ నాయకులను ఎకడికక్కడే ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ పరశురాముడు, రాజు నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎస్ రాము, సిద్దు నరసింహులు, రాజు, బ్రహ్మ, విష్ణు, ఎల్కూరు నాగరాజు, శేషంపల్లి ఆంజనేయులు, మల్దకల్ భాస్కర్ రెడ్డి, పాండు, శివన్న తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే... మాజీ మంత్రి

మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలోని బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కార్య కర్తలను ఉద్దేశించి మాట్లాడారు. గద్వాల్ నియోజకవర్గంలో పర్యటించి నియోజకవర్గ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో నిరంజన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండలంలో జరిగిన సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అనతికాలంలోనే వాగ్దానాలు నెరవేర్చలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల అగ్రాహానికి గురైందని, సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నవ తెలంగాణ - గట్టు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు.. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బలిగేర హనుమంత్ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని , రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయసింహ రెడ్డి, టీఆర్ఎస్ వెంకటేష్, తిమ్మప్ప గౌడ్, ఎస్.రాము, రాజు నాయుడు, బాసు గోపాల్, కొళాయి భాస్కర్, వీరేష్, బాసు బొజ్జయ్య నాయుడు, సామెల్, రోల్లి కృష్ణ, రవి, ఎస్ ఆంజనేయులు, తెలుగు రమేష్, గొళ్ల నర్సింహా, అంజనేయులు, చాకలి గురు స్వామి, తాయప్ప, రాజు, మధు, నల్లగట్టు రాముడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గట్టులో..



మల్దకల్‌లో..



మల్దకల్‌లో..

కవిసమ్మేళనంలో మల్దకల్ నివాసి



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రానికి చెందిన సుంకరి బసవరాజప్పకు ఆదివారం హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాముల తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి నందమూరి తారక రామారావు కళామందిరంలో కన్వీనర్ తెలుగు రచయిత, అనువాదకులు, కవి, ముహమ్మద్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం జన్మదిన సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో మల్దకల్ గ్రామ నివాసి సుంకరి బసవరాజప్ప అధ్యాపకులు, కవి, పాల్గొన్ని పరిపూర్ణ మానవుడు ప్రవక్త పై కవిత పఠణం చేసినందుకు అభినందిస్తూ ముఖ్య అతిథులచే మెమోటో, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థిలు జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ అధ్యక్షుడు గౌరవ ఖలీద్ ముబష్షిర్ జఫర్ సాహెబ్, సినీ గీత రచయిత, సాధనాల వేంకటస్వామి నాయుడు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి, గిడుగు రామమూర్తి పంతులు మనుమరాలు గిడుగు కాంతి కృష్ణ ,తెలుగు వెలుగు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావు, నవల రచయిత్రి యలమర్తి అనురాధ, డా,, కొదాటి అరుణ , కవులు, కవయిత్రులు, ఎమ్.ఎన్.విజయ్ కూమార్ పాల్గొన్నారు.

సెల్ ఫోన్‌కు 'యువత' బానిస



నవతెలంగాణ - గట్టు

నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్దుల వరకూ సెల్ ఫోన్ వలయంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి, కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయింది.. ఫోన్ అందరినీ కట్టుబానిసలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీయు వకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా కాలం వెల్లదీస్తు న్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలు తక్కువై కేవలం హాయి.. బాయ్ పలకరింపులతోనే సరిపెడుతున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటర్ అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు..

రూ.5వేల ఆర్థికసాయం..

ఇటిక్యాల - నవతెలంగాణ

ఇటిక్యాల మండలంలోని కోదండపురం గ్రామంలో ఎరుకలి సుధాకర్ కుటుంబం సభ్యులు నివసిస్తున్న హోటల్ గుడిసె దగ్ధమైంది. ఈ విషయాన్ని కార్యకర్తలు ఫోన్ చేసి చెప్పగా ఏఐసీసీ ఎస్పీ సంపత్ కుమార్ ఛత్తీస్గఢ్ ఇన్చార్జి అలంపూర్ మాజీ శాసన సభ్యుల ఆదేశాల మేరకు.. కాంగ్రెస మండల అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్‌కి తెలపగా మరుక్షణమే ఆర్ ఐ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నీ తోలుకొని పోయి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలుసుకొని ఫర్నిచర్ సామాగ్రీ ఇతరత్రా వస్తువుల ఆస్తి నష్టం జరిగిందని ఇరువురు సమక్షంలో పంచనామా చేయించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నం చేస్తామని బాధితులకు తెలియజేస్తూ తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.5000లు అందించి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వాల్మీకి నరసింహులు, కుమ్మరి తిరుపతి , పుల్లారెడ్డి , మాజీ సర్పంచ్ సుంకన్నలతో పాటు తదితరులు ఉన్నారు.


